# అంబేద్కర్ మార్గం అనుసరణీయం

- ఊరూరా రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ జయంత్యుత్సవాలు
- విగ్రహాలు, చిత్రపటాల వద్ద నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- వేడుకల్లో ప్రభుత్వ విప్‌లు అడ్లూరి, ఆది, ఎమ్మెల్యేలు డాక్టర్ సంజయ్‌కుమార్, సంజయ్ కల్వకుంట్ల, మేడిపల్లి సత్యం జగిత్యాల కలెక్టర్ యాస్మిన్ బాషా

జగిత్యాల రూరల్: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నినదిస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్


మెట్‌పల్లి: అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల

జగిత్యాల రూరల్, ఏప్రిల్14: రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మార్గం అనుసరణీయమని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం జగిత్యాల తహసీల్ చౌరస్తా, జగిత్యాలలోని 11వార్డు గాంధీనగర్‌లో, జగిత్యాల రూరల్ మండలంలోని తక్కలపల్లి గ్రామాల్లో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. జడ్పీ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వివక్షకు తావు లేకుండా అత్యున్నత విలువలతో కూడిన లౌకిక గణతంత్ర, ప్రజాస్వామిక దేశంగా భారత దేశాన్ని తీర్చిదిద్దేందుకు అంబేద్కర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఆ మహనీయుడి ఆశయాలను సఫలీకృతం చేసిన ఏకైక నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మెన్ గోలి శ్రీనివాస్, నేతలు బాలే శంకర్, దూ మాల రాజ్‌కుమార్, నకుమల్ల లక్ష్మీనారాయణ, కడమండ కమలాకర్, మహేశ్, వొల్లేం మ ల్లేశం, ఆనందరావు, పవన్, గంగాధర్, రాజేశ్, శ్రీనివాస్, ప్రవీణ్ రావు, అరుణ్ రావు, క్రాంతి ఉన్నారు.

### రాజ్యాంగ నిర్మాత ఆశయ సాధనకు కృషి

జగిత్యాల రూరల్, ఏప్రిల్14: విభిన్నమైన సంస్కృతి, ఈఆషలు, కులాలు మతాలు కలిగిన భారత దేశంలో ప్రజలందరికీ గొప్ప రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు అంబేద్కర్ అని జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా కొనియాడారు. ఆదివారం పట్టణంలోని తహసీల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పులమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టరేట్ కలెక్టర్ సమావేశ మందిరంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ న్యాయశాఖ మంత్రి గా ఉన్నప్పుడు దేశంలోని అన్ని వర్గాల వారికి ఉపయోగపడే హిందూకోడ్ బిల్లు పార్లమెంట్‌లో వీగిపోయిన సందర్భంలో మంత్రి పదవికి రాజీనామా చేసి తన పాలనా దక్షతను చాటుకున్నారని కొనియాడారు. ఇందులో అదనపు కలెక్టర్ రాంబాబు, అదనపు ఎస్పీ వినోద్ కుమార్, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి రాజ్‌కుమార్, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

సారంగాపూర్, ఏప్రిల్14: అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఎంపీపీలు కోల జమున, మసర్తి రమేశ్ అన్నారు. ఆదివారం సారంగాపూర్, బీర్‌పూర్ మండల కేంద్రాలతో పాటు రేచపల్లి, లక్ష్మీదేవిపల్లి, పెంబట్ల, అర్వల్లి, నర్సింహులపల్లి, తుంగూర్, కొల్వాయి, తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీలు మేడిపల్లి మనోహర్ రెడ్డి, పాత పద్మారమేశ్, వైస్ఎంపీపీలు సొల్లు సురేందర్, బల్మురి లక్ష్మణ్‌రావు. ఎస్ఐ తిరుపతి, అంబేద్కర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పూడూరి శోభన్ ఉన్నారు.

మల్యాల,ఏప్రిల్14: మల్యాల బ్లాక్ చౌరస్తాలో దళిత సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ జడ్పీటీసీ కొండపలకల రాంమోహన్‌రావు, సహకార సంఘాల అధ్యక్షుడు సాగర్‌రావు, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ఆనందరెడ్డి, బీజేపీ మండలాధ్యక్షుడు శ్రవణ్ పాల్గొన్నారు.

కొడిమ్యాల, ఏప్రిల్ 14: మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ఆదివారం అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా ని ర్వహించారు. కొడిమ్యాల, నాచుపల్లి గ్రామా ల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఇక్కడ దళిత సంఘాల నాయకులు ఉన్నారు.

### గొప్ప దార్శనికుడు అంబేద్కర్..

మెట్‌పల్లి, ఏప్రిల్14: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ గొప్ప దార్శనికుడని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు. ఆదివారం అంబేద్కర్ జయంతి సందర్భంగా పట్టణంలోని పార్క్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన బాటలో ప్రతి ఒక్కరూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు, బల్దియా చైర్‌పర్సన్ రాణవేని సుజాత, కౌన్సిలర్లు బంగారుకాళ్ల కిషోర్, అంగడి పురుషోత్తం, లంక గంగాధర్, ఒజ్జెల బుచ్చిరెడ్డి, మధులత, రమేశ్, లక్ష్మి, హన్మాండ్లు ఉన్నారు.

మెట్‌పల్లి రూరల్, ఏప్రిల్ 14: మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల, వేంపేట, జగ్గసాగర్, రాంలచ్చక్కపేట, ఆత్మనగర్, ఆత్మకూర్, విట్టంపేట, మెట్లచిట్టాపూర్, రంగారావుపేట, కోనరావుపేట, కొండ్రికర్ల, పెద్దాపూర్, చౌలమద్ది, బండలింగాపూర్, రాజేశ్వర్‌రావుపేట, సత్తక్కపల్లి తదితర గ్రామాల్లో అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. కాగా మేడిపల్లిలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఇక్కడ ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పేట భాస్కర్ తదితరులు వేర్వేరుగా హాజరై అంబేద్కర్‌కు నివాళులర్పించారు.

కోరుట్ల, ఏప్రిల్ 14: పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, కౌన్సిలర్లు, దళిత సంఘాల నాయకులు ఉన్నారు. ఆర్డీవో ఆఫీసులో ఆర్డీవో ఆనంద్ కుమార్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కోరుట్ల రూరల్, ఏప్రిల్ 14 : మండలంలోని మాదాపూర్, పైడిమడుగు, కల్లూరు, అయిలాపూర్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పూలమాల వేసి నివాళులర్పించారు. వెంకటాపూర్‌లో ఎంపీపీ తోట నారాయణ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు దారిశెట్టి రాజేశ్, ఆర్బీఎస్ మాజీ అధ్యక్షులు చాటి వెంకట్రావ్, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు ఉన్నారు.

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 14 : ఇబ్రహీంపట్నం, వర్షకొండ, కొమటి కొండాపూర్, ఎర్దండి, వేములకుర్తి, యామాపూర్, తిమ్మాపూర్, గోదూర్, డబ్బ తదితర గ్రామాల్లో వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు నేమూరి లత, నేతలు నేమూరి సత్యనారాయణ, సురేశ్‌రెడ్డి, తుక్కారాం, లింగారెడ్డి, చిన్నరాజన్న, సామెల్, అజయ్, రాహుల్, శ్రీనివాస్, శేఖర్, డాక్టర్ పెంట లింబాద్రి, రమేశ్, నర్సయ్య ఉన్నారు.

### ఆశయాలను కొనసాగించాలి..

మేడిపల్లి, ఏప్రిల్ 14: రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వ విఫ్ ఆదిశ్రీనివాస్ ప్రజలకు పిలుపునిచ్చారు. మహనీయుడి జయంతి సందర్భంగా దమ్మన్నపేటలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి, స్వీట్లను పంపిణీ చేశారు. మేడిపల్లి, భీమారం మండల కేంద్రాలతోపాటు మండలంలోని కట్లకుంట, పోరుమల్ల, గూండ్లపల్లి, తోంబర్‌రావుపేట, కోండాపూర్, విలాయతాబాద్, రంగాపూర్, కాచారం, వెంకట్రావుపేట, రాగోజీపేట, ఒడ్డాడు, కమ్మరిపేట, దేశాయిపేట, గోవిందారం, మోత్కురావుపేట, పసునూర్, రాజలింగంపేట, లింగంపేట, మన్నెగూడెం, దమ్మన్నపేట, కల్వకోట, వల్లంపల్లి, మాచాపూర్ గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లను పంపిణీ చేశారు. ఇక్కడ జడ్పీ ఉపాధ్యక్షుడు వోద్దినేని హరిచరణ్‌రావు, ఎంపీపీ దోనకంటి ఉమాదేవి, మాజీ సర్పంచుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, మాజీ సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు వంగ వెంకటేశం, మాజీ సర్పంచులు క్యాతం వరలక్ష్మి, ఈర్నాల సంపత్‌కుమార్, తొటి తిరుపతిరెడ్డి, గడ్డం నారాయణరెడ్డి, మామిడి సత్తవ్వ, ద్యావనపెల్లి అభిలాష్, బత్తుల పోచమ్మ, పూదరి భావాయి, చిట్యాల సురేశ్, కాటిపెల్లి జగదీశ్వర్‌రెడ్డి, బాలు సాని లహరిక, బుడుత జయశ్రీ, పిట్టల లక్ష్మి, చెక్కపెల్లి అరుణ, నాంచారి స్వప్న, కరండ్ల మధూకర్, దుంపేట లక్ష్మీనర్సయ్య, మాలోత్ లచ్చనాయక్, గాజోజి చారి, ఆదె హన్మక్క, సమత, కుందూరి బాలరాజు ఉన్నారు.

మారుతీనగర్(మల్లాపూర్),ఏప్రిల్ 14: మల్లాపూర్‌లో కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగా సాతారం గ్రామంలో అంబేద్కర్ సంఘ నాయకులు బైక్ ర్యాలీ తీశారు.

### బాబా సాహెబ్ సేవలు చిరస్మరణీయం..

ధర్మపురి,ఏప్రిల్14: రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ఆదివారం ధర్మపురిలోని అంబేద్కర్ చౌక్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..అతి పెద్ద ప్రజాస్వామ్యమైన భారతదేశానికి రాజ్యాంగం రచించి, దేశ ప్రజలందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వంతో పాటు పేదలకు సంక్షేమ పథకాలను అందించేందుకు అంబేద్కర్ కృషి చేశారన్నారు. ధర్మపురిలో అంబేద్కర్ సంఘ భవనంతో పాటు స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ మండలాధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, దళిత సంఘాల నేతలు పారుపెల్లి రాజమల్ల య్య, ఎంపీపీ చిట్టిబాబు, జడ్పీటీసీ అరుణ, బుగ్గారం జడ్పీటీసీ రాజేందర్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు దినేశ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ నాగలక్ష్మి, నేతలు జక్కు రవి, వేముల రాజేశ్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

పెగడపల్లి, ఏప్రిల్ 14 : పెగడపల్లి, బతికపల్లి, వెంగళాయిపేట, నంచర్ల, నందగిరి గ్రామాల్లోని అంబేద్కర్ విగ్రహాలకు వివిధ పార్టీల నాయకులు, దళిత సంఘాల బాధ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని చెప్పారు.

వెల్గటూర్ ఏప్రిల్ 14: ఎండపల్లి మండలంలోని పాత గూడూర్, ఎండపల్లి, గుల్లకోట, కొత్తపేట, కొండాపూర్, సూరారం , కిసన్‌రావుపేట, జగదేవ్‌పేట, పైడిపల్లి గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల వద్ద ప్రజా ప్రతినిధులు, అధికారులు, వివిధ కుల సంఘాల నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దళిత సంఘాల నేత ముల్కల గంగారం అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఇక్కడ చొప్పదండి బుచ్చిలింగం, గంధం లక్ష్మీనారాయణ, అరికిల్ల మహేందర్, బోయిని సతీశ్, తిరుపతి, వెంకటేశ్, మేర్గు జాని, తిరుపతి, ప్రభాకర్, పోశెట్టి, ప్రసాద్, నర్సయ్య, రాజు, వేణు, రవి, నగేశ్ తదితరులు ఉన్నారు.

### భావితరాలకు ఆదర్శం

జగిత్యాల కలెక్టరేట్, ఏప్రిల్14: అంబేద్కర్ జీవితం భావితరాలకు ఆదర్శమని, జిల్లా అడిషనల్ ఎస్పీ వినోద్‌కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళుల ర్పించారు. ఏఆర్ ఇన్‌స్పెక్టర్ వేణు, ఆర్ఎస్ఐలు కృష్ణ, మల్లేశ్, మనీష్, వినోద్‌రెడ్డి, ప్రణీత్ ఉన్నారు.

కథలాపూర్: మండలవ్యాప్తంగా అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు మహనీయుడి విగ్రహాలు, చిత్రపటాలకు పూలమాలలే వేసి నివాళులర్పించారు.

జగిత్యాల రూరల్: అంబేద్కర్ విగ్రహానికి నమస్కరిస్తున్న కలెక్టర్ యాస్మిన్‌బాషా

ధర్మపురి: అంబేద్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

కొడిమ్యాల: అంబేద్కర్ జయంతి వేడుకల్లో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

మేడిపల్లి: కేక్ కట్ చేస్తున్న విప్ ఆది శ్రీనివాస్

నమస్తే తెలంగాణ CLASSIFIED
FINANCIAL SERVICES
★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నొవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

## బాధిత కుటుంబానికి 'ఆది' పరామర్శ

మేడిపల్లి, ఏప్రిల్ 14 : దమ్మన్నపేట గ్రామానికి చెందిన నిమ్మ రాజశేఖర్ (36) గల్ఫ్ దేశమైన సౌదీలో ఈ నెల 3న గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆదిశ్రీనివాస్ ఆదివారం రాజశేఖర్ భార్య మాధవి, కూతుర్లను పరామర్శించారు. ప్రభుత్వపరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇక్కడ మేడిపల్లి, భీమారం కాంగ్రెస్ మండలాధ్యక్షులు ఏనుగు రమేశ్‌రెడ్డి, సింగిరెడ్డి నరేశ్‌రెడ్డి, నాయకులు ఏనుగు రాఘవరెడ్డి, మొనుగూరి గణేష్, చేపూరి నాగరాజు, గంగారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు. అలాగే ప్రమాదం జరిగిని మిల్లును విప్ ఆదిశ్రీనివాస్ ఆదివారం సందర్శించారు. బాధితుడితో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకొని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

## ఆర్థిక సాయం

పెగడపల్లి, ఏప్రిల్ 14: పెగడపల్లి మండలం ఏడుమోటలపల్లి తండాకు చెందిన నిరుపేద భూక్యా అంజానాయక్‌కు వెంగళాయిపేటకు చెందిన చెట్ల కిషన్ దంపతులు, ల్యాగలమర్రి ఎంపీటీసీ మంద అంజయ్య రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు బుర్ర రాములుగౌడ్, విష్ణు, మద్దెల సుధీర్, ప్రవీణ్‌కుమార్, రామాగౌడ్, అంజినాయక్ ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

మల్యాల, ఏప్రిల్ 14: మండలంలోని కొండగట్టు సబ్‌స్టేషన్ పరిధిలో 33/11 కేవీ విద్యుత్‌లైన్ల మరమ్మతు నేపథ్యంలో సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు సోమవారం విద్యుత్ సరఫరాలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అంతరాయం కలుగుతుందని రామన్నపేట సెక్షన్ ఏఈ ఈ శ్రీనివాస్ తెలిపారు. కొండగట్టు, సర్వాపూర్, బల్వంతాపూర్ గ్రామాల్లోని వ్యవసాయ, గృహ, వాణిజ్య వినియోగదారులు సహకరించాలని కోరారు.

## కళాశాలలో దొంగతనం

మల్యాల, ఏప్రిల్ 14: మల్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం చోరీ జరిగింది. ప్రిన్సిపాల్, ఎగ్జామినేషన్ గదుల తాళాలు పగులగొట్టి కంప్యూటర్, మానిటర్, హార్డ్ డిస్క్‌లను దుండగులు దొంగిలించినట్లు మల్యాల ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు.

## జ్యోతి స్కూల్ వార్షికోత్సవ హంగామా

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 14: పట్టణంలోని పద్మనాయక కల్యాణ మండపంలో జ్యోతి హైస్కూల్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్ధార్థ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్ ఫౌండర్ మంజుల రమాదేవి, పాఠశాల డైరెక్టర్లు బియ్యాల హరిచరణ్‌రావు, జగిత్యాల జిల్లా ట్రస్మా అధ్యక్షుడు బోయినపల్లి శ్రీధర్ రావు అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ట్రస్మా అధ్యక్షుడు శ్రీధర్‌రావు మాట్లాడుతూ నేటి పోటీ ప్ర పంచంలో విద్యార్థులకు విద్యతో పాటు సామాజిక అంశాలపై అవగాహన ఉండాలన్నారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు, నాటికలు ప్రేక్షకులను అలరించాయి. స్కూల్ డైరెక్టర్లు మంజుల రమాదేవి, మౌనికారావు, రజిత రావు, అజిత, సుమన్‌రావు ఉన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు

కోరుట్ల, ఏప్రిల్ 14: పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం శివనందిని పాఠశాలకు చెందిన 1995 – 96 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ సందర్భంగా చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్న విద్యార్థులు, ఉల్లాసంగా గడిపారు. విద్యా బుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాముశర్మ, ప్రవీణ్, సాయికృష్ణ పాల్గొన్నారు.

## ఎన్ఎస్‌వీలో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

గ్రాడ్యుయేషన్ డేలో విద్యార్థులతో అల్ఫోర్స్ చైర్మన్

మల్యాల, ఏప్రిల్ 14: మల్యాల ఎక్స్‌రోడ్ చౌరస్తాలో గల ఎన్ఎస్‌వీ (అల్ఫోర్స్) పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డేను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు బాల్యదశ నుంచే సామాజిక విషయాలపై అవగాహన కల్పించేందుకే గ్రాడ్యుయేషన్ డే నిర్వహించామని చెప్పారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారం

కోరుట్ల, ఏప్రిల్ 14: పట్టణంలోని అయ్యప్ప, జ్ఞాన సరస్వతీ మాత ఆలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల హాజరై ఆలయ చైర్మన్ అంబటి శ్రీనివాస్, సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఆలయ అభివృద్ధికి సహకరిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకు ముందు విషు పండుగ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ శాశ్వత గౌరవాధ్యక్షుడు నారాయణ, అర్చకులు రాముశర్మ ఉన్నారు.

## అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలకు అడ్డుకట్ట

అగ్నిమాపక పరికరాలను ప్రదర్శిస్తున్న సిబ్బంది

మెట్‌పల్లి,ఏప్రిల్14: అప్రమత్తతతోనే అగ్నిప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని మెట్‌పల్లి అగ్నిమాపక కేంద్రం అధికారి మల్లికార్జున్‌యాదవ్ అన్నారు. ఆదివారం అగ్నిమాపక కేంద్రంలో వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అసువులుబాసిన సిబ్బంది ఆత్మకు శాంతి కలుగాలని ఆకాంక్షిస్తూ నివాళులర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం అగ్నిమాపక పరికరాలను ప్రదర్శించి పనితీరును ప్రజలకు వివరించారు. ఎక్కడైనా అగ్నిప్రమాదాలు జరిగితే 8712699236, 8712699237కు సమాచారం అందించాలని సూచించారు.

## మానవత్వం చాటుకున్న మాజీ సర్పంచ్

రక్తదానం చేస్తున్న తిరుపతి

మారుతీనగర్, ఏప్రిల్ 14: మానవత్వం చాటుకున్నాడు మెట్‌పల్లి మండలంలోని వెల్లుల్ల గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు తిరుపతి. బండలింగాపూర్‌కు చెందిన ఓ మహిళకు ఓ ప్రైవేటు దవాఖానలో ఆదివారం శస్త్ర చికిత్స కోసం అత్యవసరంగా రక్తం అవసరముండగా స్పందించిన ఆయన స్థానిక బ్లడ్ బ్యాంకులో రక్తదానం చేశారు. అత్యవసర సమయంలో 28సార్లు రక్తదానం చేసిన తిరుపతిని బ్లడ్ బ్యాంక్ సిబ్బందితో పాటు కుటుంబ సభ్యులు, వైద్యులు అభినందించారు.

## బీజేపీకి అవినీతిపై మాట్లాడే హక్కు లేదు

మాట్లాడుతున్న భూమేశ్వర్

కోరుట్ల, ఏప్రిల్ 14: బీజేపీకి అవినీతిపై మాట్లాడే హక్కు లేదని వామపక్ష పార్టీల నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని సీప్రభాకర్ భవన్‌లో భారత్ బచావో పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్ నేతలు మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను ఓడించాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో వామపక్ష పార్టీల రాష్ట్ర నేతలు అబ్బాస్ బాబు, చలపతిరావు, సుతారి రాములు, ముక్రం, లెల్లల బాలకృష్ణ, వెన్న సురేశ్, తిరుపతి నాయక్, చింత భూమేశ్వర్, ఏఐఎస్ఎఫ్ శివసాయిరెడ్డి, రాధ, హనుమంతు, ఉస్మాన్ కిరణ్ దేవదాస్, వంశీకృష్ణ, రామయ్య, రమేశ్, గంగాధర్, రామిల్ల రాంబాబు, భూమయ్య, దయానంద్ ఉన్నారు.

## 'లిటిల్ జీనియస్' వీడ్కోలు వేడుకలు

వీడ్కోలు వేడుకల్లో విద్యార్థినుల ఆటా పాట..

కోరుట్ల, ఏప్రిల్ 14:పట్టణంలోని కటుకం సంగయ్య ఫంక్షన్ హాల్‌లో లిటిల్ జీనియస్ హైస్కూల్ వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. జూనియర్లు, సీనియర్లకు సాదరంగా వీడ్కోలు చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థుల తెలంగాణ సాంస్కృతిక, సినీ, జానపద నృత్య రూపకాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా ఎంఈవో గంగుల నరేశం హాజరయ్యారు. ఇక్కడ కాలేజీ కరస్పాండెంట్ బండి మహదేవ్, ప్రిన్సిపాల్ రాధాకృష్ణ, డైరెక్టర్లు, మదర్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

సారంగాపూర్, ఏప్రిల్14: మండలంలోని నాగునూర్‌లో ఆదివారం అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సం